ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఆదివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగు రంగు పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళలో గుంపులుగా వెళ్లి ఆలయాలు, చెరువుల వద్ద పాటలు పాడుతూ.. బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల్లోని చెరువులలో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేటలోని రైతు బజార్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సూర్యాపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సూర్యాపేట : బతుకమ్మతో మహిళ, చిన్నారులు


నూతనకల్ : చిల్పకుంట్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నాగారం మండల కేంద్రంలో..


చివ్వెంల మండల కేంద్రంలో..


సూర్యాపేట : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..


సూర్యాపేట : బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు


సూర్యాపేట అర్బన్ : తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్‌లో..


తిరుమలగిరిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సూర్యాపేట అర్బన్ : వజ్ర టౌన్‌షిప్‌లో బతుకమ్మ సంబరాలు


తిరుమలగిరిలో బతుకమ్మలతో మహిళలు


తుంగతుర్తి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నాగారంలో బతుకమ్మతో మహిళ, చిన్నారి


అర్వపల్లిలోని తుంగతుర్తి రోడ్డులో..


సూర్యాపేట అర్బన్ : విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి


పెన్‌పహాడ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


తుంగతుర్తి : కొత్తగూడెంలో..


నాగారం : నర్సింహులగూడెంలో..


ఆత్మకూర్(ఎస్)లో..


అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో..


తుంగతుర్తి : సంగెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


తిరుమలగిరిలో బతుకమ్మతో వెళ్తున్న మహిళలు


పెన్‌పహాడ్ : అనాజీపురంలో..

క్లుప్తంగా

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న దొంగరి యుగేందర్

పెన్‌పహాడ్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో నిర్వహించిన బూత్‌స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ బొలిశెట్టి మధు, రామినేని కృష్ణయ్య, హిమకర్‌రెడ్డి, మేకపోతుల సీతరాములు, శ్రావణ్, దాచేపల్లి నాగయ్య, గంగారపు సైదులు, విజయ్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, జగన్‌రెడ్డి, పటాన్ అక్రమ్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, సింహాద్రి, వెంకటచారి పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

అర్వపల్లి : తిమ్మాపురంలో నేస్తమా యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రోత్సవాల తృతీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ వివిధ రకాల సాంస్కృతిక, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బొల్లం సతీష్, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, విగ్రహ దాత జ్యోతుల మధు, బింగి బాలరాజు, బొల్లం ప్రభాకర్ పాల్గొన్నారు.

పోరు కేతనం అవ్వాలి

తుంగతుర్తి : దళారీ, పెట్టుబడుదారులపై బతుకమ్మ పోరు కేతనం అవ్వాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సంగెంలో బతకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బతుకమ్మ అంటే జీవితాన్ని, ప్రకృతిని ప్రేమించడం, విశ్వ మానవ శ్రేయస్సు కోరడం అని అన్నారు. పాలకవర్గాలు ఈ పండుగకు సనాతన ధర్మం అంటగట్టి హిందూ మతం రంగు పులమడం హేయమైన చర్య అని తెలిపారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ లాంటి మత చాందసవాదులు బతకమ్మ పండుగను జరిపేందుకు అర్హులు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రామలింగస్వామి, వెంకన్న, పాపులు, సోములు తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో పూజలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని చాయాసమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌర హోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, ఇంద్రారెడ్డి, యాద టగిరి, బెలిదె లక్ష్మయ్య, అర్చకులు భీంపాండే, శ్రీరాంపాండే, అంకిత్‌పాండే పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక


నాగారం : నాగారం మండల కేంద్రానికి సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్నట్లు తహసీల్దార్ హరికిషోర్ శర్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్‌లు ఆదివారం వేరు, వేరు ప్రకటనల్లో తెలిపారు. నాగారంబంగ్లాలోని ఎమ్మార్పీ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీకి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

రాగిపిండి, బెల్లం వచ్చేశాయ్!

అర్వపల్లి : మండలంలోని 29 పాఠశాలలకు రాగిజావ పంపిణీకై రాగిపిండి, బెల్లం ఆదివారం ఎమ్మార్సీకి చేరాయి. ఆరు బస్తాల బెల్లం, ఆరు బస్తాల రాగి పిండి వచ్చిందని ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. మండలంలోని 29 పాఠశాలలకు చెందిన 1,509మంది విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో రోజు విడిచి రోజు రాగిజావ పిల్లలకు అందించనున్నట్లు తెలిపారు.

కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ఉపాధ్యాయుడికి సన్మానం

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రానికి చెందిన సూర్యాపేట కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మద్దిరాల మండలం కుక్కడం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, మద్దిరాల మండల ఉత్తమ ఉపాధ్యాయుడు గిలకత్తుల యల్లాగౌడ్‌ను గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డేగల శ్రీనివాస్‌నాయుడు, గుణగంటి వెంకన్నగౌడ్, ఆవుల సింహాద్రి, బొల్లికొండ భిక్షం, మల్లేష్, గిలకత్తుల ప్రవీణ్, గుండ్ల లింగయ్య, అబ్బగాని విజయ్, గిలకత్తుల నాగరాజు, జంపాల వినోద్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న గ్రామస్తులు

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి


తిరుమలగిరిలో లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు


తుంగతుర్తి : బందరామారంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మురళీ, కొత్తగట్టు మల్లయ్య, రాంప్రభు, సోమనారాయణ, కందుకూరి ప్రవీణ్, సోమకృష్ణ, మధు, రవి, శేఖర్, ఉపేందర్, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, సోమయ్య, మల్లయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగశీలి అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని బండరామారంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరి, తునికిసాయిలు, వెంకటనారాయణ, గోపగాని వెంకన్న, కొల్లూరి మహేందర్, ఆకారపు భాస్కర్ పాల్గొన్నారు.

దేశ సేవలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర కీలకం

నూతనకల్ : దేశ సేవలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర కీలకమని శ్రీధర్‌జీ, నకిరేకంటి వెంకన్న అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పాటు చేసి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కుల మతాలకు అతీతంగా దేశ సంరక్షణ కోసం ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్ది సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, వేణు, మధుసూదన్‌రెడ్డి, ముత్తయ్య, వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి అశోక్, గణేష్, బద్దం వెంకట్‌రెడ్డి, ముత్యం మణిబాబు తదితరులు పాల్గొన్నారు.


ఉత్సవాల్లో పాల్గొన్న ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు

ధర్మ సమాజ్ పార్టీ నాగారం మండల అధ్యక్షుడిగా నాగార్జున



నాగారం : ధర్మ సమాజ పార్టీ నాగారం మండల నూతన కమిటీని జిల్లా కన్వీనర్ సూరెపెల్లి సైదులు మహారాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిప్పలపల్లి నాగార్జున మహారాజ్, ఉపాధ్యక్షుడిగా రావుల వినయ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పేరాల పెద్ద శ్రీనివాస్, కోశాధికారిగా పేరాల వీరేష్, కార్యదర్శులుగా బెల్లి వీరయ్య, కండె విజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ జిల్లా నాయకులు నిరంజన్ యాదవ్, డి. విజయరామరాజు, నాగరాజు, అంజి, వెంకన్న, చందు, నందు, నవీన్, బన్నీ, శివకుమార్, రామకృష్ణ, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

నాగారం : మాచిరెడ్డిపల్లి గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో మంజూరైన హైమాస్ట్ లైట్లను ఆదివారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు పసుపులేటి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మందుల సామేల్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి 18 యూనిట్ల హైమాస్ట్ లైట్లను మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి, యాదగిరి, శ్రీను, మహేష్, వీరయ్య, ఉప్పలయ్య, ఎల్లయ్య, మహేష్, రామచంద్రు, మధు, కృష్ణమూర్తి, మల్లేష్, యాదగిరి, రాము, కర్ణాకర్, శ్రీను, పుల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేయడం అభినందనీయం




అన్నదానం ప్రారంభిస్తున్న వేణారెడ్డి

సూర్యాపేట : అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్నేహితులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ఈగ దయాకర్, రవ్వ కేశవరెడ్డి, గుండా వెంకన్న, గోపారపు రాజు, కొండా శ్రీనివాసరావు, బచ్చు పురుషోత్తం, బొల్లం సురేష్, చందా రాజశేఖర్, నెమిలిపురి నరేందర్, ఉప్పలంచ కృష్ణ, చిత్తలూరి శ్రీధర్ రావు, కర్నాటి వంశీ, గుడిపాటి రమేష్, నరేంద్రుని విద్యాసాగర్ పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రంగు ముత్యంరాజు గురుస్వామి ఆదివారం మహాలయ అమావాస్యను పురస్కరించుకొని పట్టణంలో అల్పాహారం పంపిణీ చేశారు. పట్టణంలోని వివిధ చౌరస్తాలలో ఉంటున్న అనాథలకు, వ్యాపార నిమిత్తం పట్టణానికి వచ్చిన వారికి అల్పాహారం పంపిణీ చేశారు.

నీట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు




కడపర్తి సిద్ధార్థ యాతాకుల శ్రీజ పి. థెరిస్సా

ఆత్మకూర్ (ఎస్) : మెడికల్ బోర్డు ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాల్లో మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కడపర్తి సిద్ధార్థ రాష్ట్ర స్థాయిలో 336వ ర్యాంక్ సాధించాడు. ఆలిండియా 23,820వ ర్యాంక్ సాధించాడు. అలాగే మండల కేంద్రానికి చెందిన యాతాకుల వెంకన్న, వెంకటమ్మల కుమార్తె యాతాకుల శ్రీజ 407 మార్కులు సాధించి ఆలిండియా 19,593వ ర్యాంక్ పొందింది.

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన ఆశా వర్కర్ పల్లెపంగి వెంకటరమణ–విజయ్‌ల కుమార్తె పల్లెపంగి థెరిస్సా ఈ నెల 19న వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 5016వ ర్యాంకు సాధించి మహబూబాద్ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. దీంతో పాటు ఎంసెట్‌లో 1355వ ర్యాంకు సాధించి పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పశువైద్య కళాశాల కోరుట్లలో సీటు సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.